ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 363 | పేజీలు: 6 | వెల: రూ.3/- | ఆదివారం 12 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# టీఎంసీ అవినీతిపై 'వైట్' పేపర్ రిలీజ్ చేస్తాం

**భారీ జనసంద్రం చూస్తే ఫలితాల సంకేతమన్న ప్రధాని**

**టీఎంసీపై అవినీతి ఆరోపణలు, వైట్ పేపర్ హామీ**


**సీఏఏ ద్వారా శరణార్థులకు పౌరసత్వం వేగవంతం చేస్తామన్న మోదీ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సభకు హాజరైన వేలాది మంది ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన మోదీ, ఈ భారీ జనసంద్రం మే 4న వచ్చే ఫలితాలకు ట్రైలర్ అంటూ వ్యాఖ్యానించారు.

బర్ధమాన్ ప్రాంతంలో నిర్వహించిన ఈ సభలో ప్రజల ఉత్సాహం, నిబద్ధత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్న ఆయన, బంగాల్‌లో మార్పు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. "వేలాది మంది ఇలా ఒకచోట చేరడం అంటే ఇది సాధారణ విషయం కాదు. ఇది భయంపై విశ్వాసం గెలుస్తుందనే సంకేతం" అని అన్నారు. టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తూ, గత 15 ఏళ్ల పాలనలో భారీ అవినీతి జరిగిందని మోదీ ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే టీఎంసీ మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతి వ్యవహారాలపై పూర్తి వివరాలతో వైట్ పేపర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అవినీతి వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని ..మిగతా 2లో



# అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు

**రూ.15 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సేఫ్**

**భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఐలాపూర్‌లో ఆక్రమణల తొలగింపు**

**రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా భారీ ఆపరేషన్**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు, నిర్మాణాలను నేలమట్టం చేస్తూ, రూ.కోట్ల విలువైన ఆస్తులను కాపాడుతున్న హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పని చెప్పింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ లో హైడ్రా భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. రెవెన్యూ, పురపాలక అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా నేలమట్టం చేసింది. కూల్చివేతల సందర్భంగా ఘర్షణ వాతావరణం తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. ప్రభుత్వం, ఇనాం భూముల్లో అనధికారికంగా నిర్మించిన భవనాలకు సంబంధించి హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు రావడంతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో భవనాన్ని కూల్చి వేశారు. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని

## ఫ్యూచర్ సిటీ గురించి తర్వాత..
# ముందు నీ ఫ్యూచర్ చూస్కో

**అధికారం ఎవరికీ శాశ్వతం కాదు**

**రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు: కేటీఆర్**

**పేదల భూములను అరాచకంగా లాక్కుంటున్నారన్న కేటీఆర్**

**ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో భూ దందాకు తెరలేపారని మండిపాటు**



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

అన్ని వర్గాలను మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు అనుచరుల కోసం పేదవాళ్ల భూములను అరాచకంగా గుంజుకుంటున్న రేవంత్ రెడ్డి, తెలంగాణ చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని చీత్కరించే రోజులు తప్పకుండా వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి పదవి దిగిపోయిన తర్వాత కనీసం పలకరించే నాథుడు కూడా ఉండడని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఆ విషయం మర్చిపోయి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలు ఖచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. ఈరోజు మున్సిపల్ ఎన్నికల అనంతరం దాదాపు రెండు నెలల పాటు అన్ని రకాల అన్యాయాలు, అక్రమాలు చేసిన తర్వాత ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ సమితి గులాబీ జెండా ఎగిరిందన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వాళ్లు గెలిచిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ అక్రమంగా చైర్మన్ పదవులను తీసుకునేందుకు అనేక దురాగతాలకు పాల్పడిందని, అయితే చివరికి న్యాయం గెలిచిందని కేటీఆర్ అన్నారు.

**ఫార్మాసిటీ పేరుతో సీఎం రేవంత్ భూ దందా..**

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేటీఆర్, తాజాగా మున్సిపల్ ..మిగతా 2లో



## జీవన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం
# కరెక్ట్ కాదు

**ఇప్పటికీ జవన్ రెడ్డి అంటే మాకు గౌరవం**

**మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకోవడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఘాటుగా స్పందించారు. జీవన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం కరెక్ట్ కాదని, ఆయన అంతటి పెద్ద నాయకుడు ఇలాంటి తప్పు చేస్తారని ఊహించలేదని ఆయన పేర్కొన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడూ సముచిత గౌరవం దక్కిందని మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. కేవలం స్థానికంగా ఉన్న చిన్నపాటి సమస్యల కారణంగా దశాబ్దాల అనుబంధం ఉన్న పార్టీని వీడటం సరికాదని ఆయన హితవు పలికారు. "ఇన్నేళ్లుగా కేసీఆర్ అవినీతిపై పోరాటం చేసిన జీవన్ రెడ్డి.. ఇప్పుడు అదే కేసీఆర్ పక్కన కూర్చోవడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇలాంటి నవ్వుల పాలయ్యే పనులు ఆయన స్థాయికి తగవు" అని ..మిగతా 2లో

# జీసీసీలకు అడ్డాగా హైదరాబాద్

**మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

ప్రపంచంలోని దిగ్గజ ఫైనాన్స్ సంస్థలన్నీ తమ గ్లోబల్ సామర్థ్య కేంద్రాల ఏర్పాటుకు హైదరాబాద్ నగరాన్ని గమ్యస్థానంగా ఎంచుకున్నాయని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. నైపుణ్యాలతో కూడిన టేలెంట్ పూల్, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ సమస్య లేని రోడ్లు, అందుబాటులో ఉండే అద్దెలు ప్రముఖ కంపెనీలని ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. న్యూయార్క్ కేంద్రంగా ..మిగతా 2లో

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

**అధికారికంగా ప్రకటించిన బోర్డు**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ..మిగతా 2లో






## జగిత్యాలలో బీఆర్ఎస్
# భారీ బహిరంగ సభ

**జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు**

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి

## ఫ్యూచర్ సిటీ గురించి తర్వాత..

# ముందు నీ ఫ్యూచర్ చూస్కో

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల్లో గెలిచిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లను, సర్పంచ్‌లను సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే అరాచకాలను ఎదుర్కొని బలంగా నిలబడిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు, పార్టీ యువ నాయకుడు ప్రశాంత్ రెడ్డిని ప్రత్యేకంగా కేటీఆర్ అభినందించారు. మంచి నాయకత్వం, మొండితనం ఉన్న నాయకత్వం ఉంటే ఖచ్చితంగా ప్రజలు ఆదరిస్తారని ప్రశాంత్ ఈ ఎన్నికల్లో సాధించిన విజయం నిరూపించిందన్నారు. ఇక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మా సిటీ పేరుతో భూముల దందా చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం సేకరించిన 14,000 ఎకరాల ఫార్మా సిటీ భూములను తిరిగి రైతన్నలకు ఇస్తామని చెప్పి వారితో ఓట్లు వేయించుకొని, ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో మోసం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒకవైపు కోర్టులో ఫార్మా సిటీ ఉందని చెబుతూ, బయటకు వచ్చి అవే భూముల్లో ఫోర్త్ సిటీ కడతామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందన్నారు. ఆనాడు ఫార్మా సిటీ భూముల్లో అప్పటి సీఎల్పీ నాయకుడిగా ఉన్న భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మిగిలిన మేధావులు పాదయాత్ర చేసి, "మాకు ఓటు వేస్తే మీ భూములు మీకు తిరిగి అప్పజెపుతాం" అని హామీ ఇచ్చారని, రెండున్నర సంవత్సరాల తర్వాత మరో 16,000 ఎకరాల అదనపు భూమిని రైతుల నుంచి గుంజుకొని ఫోర్త్ సిటీని, భారత్ ఫ్యూచర్ సిటీని కడతానని నాటకాలు ఆడుతున్నారన్నారు. కేవలం తన అనుచరులకు, తన కుటుంబ సభ్యులు సోదరులకి భూములు కట్టబెట్టడం కోసమే ఈ ఫ్యూచర్ సిటీ డ్రామాను రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ తెరలేపిందన్నారు.

**ఆ తెలివి రేవంత్ రెడ్డికి లేదు..**

ఉన్న సిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ రెడ్డికి లేదు.



ఉన్న సిటీలో దోమలు కుట్టి జనం చనిపోతుంటే పట్టించుకునే పరిస్థితి లేదు, అలాంటిది ఫ్యూచర్ సిటీ కడతానని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. ఫ్యూచరే లేని నాయకుడు మళ్లీ ఫ్యూచర్ సిటీ కడతా అంటే ప్రజలు నవ్వుతున్నారన్నారు. గత ప్రభుత్వం కోహెడలో 178 ఎకరాల భారీ విస్తీర్ణంలో అతిపెద్ద పండ్ల మార్కెట్ కడతామని అంటే, వాటిని మళ్ళీ ఇప్పుడు రాచకొండ గుట్టలకో, రామోజీ ఫిలిం సిటీ అవతలకో పోవాలని చెప్పి ప్రభుత్వం చెబుతుందన్నారు. ఈ ఉన్న 178 ఎకరాలను అమ్ముకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఒకప్పుడు నిషేధిత భూముల జాబితాను తగ్గించి భూమి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 16 లక్షలు ఉన్న నిషేధిత భూముల సంఖ్యను కోటి ఎకరాలకు పెంచి, అందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ భూముల దందా చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఈ నిషేధిత జాబితాను అడ్డుపెట్టుకొని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతూ భూముల దందా సెటిల్మెంట్లకు పాల్పడుతున్నారన్నారు.

**వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది..**

ఇక ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే అవినీతి గురించి, అరాచకాల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు. హోటళ్ల నుంచి, బార్ల నుంచి, క్రషర్ల నుంచి ప్రతి ఒక్కరి నుంచి అడ్డగోలుగా నెలకి ఇంత చొప్పున రేటు నిర్ణయించి వసూలు చేస్తున్న అరాచకాలను కేటీఆర్ ప్రస్తావించారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా రేవంత్ రెడ్డి లాంటి అరాచక శక్తిని ఎదుర్కొని, అక్రమ కేసులను ఎదుర్కొని పార్టీ వెంటనే నిలబడి మున్సిపల్ పీఠాన్ని దక్కించుకున్న ప్రతి ఒక్క నాయకుడికి, మున్సిపల్ కౌన్సిలర్‌కి పేరు పేరునా ధన్యవాదాలు చెబుతున్నానని కేటీఆర్ తెలిపారు. రెండున్నర సంవత్సరాల పాటు మన పార్టీకి ఉన్న కష్టకాలం పోయిందని, త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రానున్న గవర్నమెంట్లో వారందరినీ గుర్తుంచుకొని మరీ తగిన విధంగా శిక్షిస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల కోసం పని చేయాలని కేటీఆర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మా వద్ద నాణ్యమైన చమురు ఉంది

**కొనడానికి ముందుకు రండి: ట్రంప్ పిలుపు**

**వాషింగ్టన్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌తో శాంతి చర్చలకు ముందు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు అతిపెద్ద చమురు ఆర్థిక వ్యవస్థలైన రష్యా, సౌదీ అరేబియా కంటే తమ వద్దే ఎక్కువ చమురు ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత నాణ్యత కలిగిన చమురు, గ్యాస్‌ను నింపుకోవడానికి ప్రపంచ దేశాలకు చెందిన అనేక ఖాళీ చమురు ట్యాంకర్లు అమెరికా తీరం వైపు వస్తున్నాయని పేర్కొన్నారు. 'మేము మీకోసం ఎదురు చూస్తున్నాం.. త్వరితగతిన స్పందించండి' అంటూ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడికైనా చమురు ఎగుమతి చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందన్నారు. మరికొన్ని గంటల్లో ఇరుదేశాల మధ్య చర్చలు ప్రారంభమవ్వనున్న నేపథ్యంలో ఇరాన్ అమెరికాకు పలు షరతులు విధిస్తుండడంతో కాల్పుల విరమణ ప్రయత్నాలు ఆలస్యమవుతున్నాయి. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ బృందం పాకిస్థాన్‌కు వచ్చి నాలుగు గంటలకు పైగా



అయినప్పటికీ, ఇరాన్ ప్రతినిధులతో ఇంకా ప్రత్యక్ష చర్చలు జరపలేదు. పాకిస్థాన్ ప్రధాని షరీఫ్ ఇప్పటికే వాన్స్‌తో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇరాన్ అధికారుల బృందం పాక్ అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ, స్తంభింపజేసిన ఇరాన్ నిధుల విడుదల అనే రెండు షరతులను ఇరాన్ అమెరికా ముందు ఉంచింది. అవి అమలైతేనే చర్చలు జరుగుతాయని స్పష్టం చేసింది.

# విద్యార్థుల విజ్ఞానానికి 'సమ్మర్ క్యాంప్' ఒక వేదిక ప్రొఫెసర్ విజయలక్ష్మి

**డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యపై అవగాహన సదస్సు**

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 10, (ప్రభాత ఉదయం)**

విద్యార్థుల విజ్ఞానానికి సమ్మర్ క్యాంపు ఒక వేదికని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ విజయలక్ష్మి అన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అమె సూచించారు. వెంకటరమణ కాలనీలోని గోకుల్ ప్లాట్స్‌లో డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ఉపయోగాలు అనే అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువును కష్టంగా భావిస్తే సమాజంలో వెనుకబడిపోతారని





సమ్మర్ క్యాంపుపై అవగాహన కల్పిస్తున్న డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ సభ్యులు..

హెచ్చరించారు. నిత్యం పాఠశాలకు హాజరైనప్పుడే పాఠాలు అర్థమవుతాయని, గైర్హాజరు కావడం వల్ల చదువుపై పట్టు కోల్పోయి మధ్యలోనే మానేసే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ఎండల్లో తిరుగుతూ ఆరోగ్యం పాడుచేసుకోకుండా, సమ్మర్ క్యాంపుల్లో చేరడం వల్ల కొత్త విషయాలను నేర్చుకోవచ్చని విజయలక్ష్మి సూచించారు. ఇక్కడ నిర్వహించే వివిధ కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని తద్వారా చదువుపై ఆసక్తి పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

**ఉచిత భోజనం ఉల్లాసకరమైన శిక్షణ**

డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ వ్యవస్థాపకురాలు చావా అరుణ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఆటలు పాటల, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాల తోపాటు కంప్యూటర్ విద్యలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే విద్యార్థులకు ఉచితంగా ఆహార సౌకర్యం కూడా కల్పిస్తున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవయాని, ఉపాధ్యాయులు జయలక్ష్మి, ప్రసన్న, లావణ్య, జలంధర్, రాఘవరెడ్డి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# జీసీసీల గమ్యస్థానంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి...

కార్యకలాపాలు నిర్వహించే పికో టెక్నాలజి సంస్థప్రతినిధులు శనివారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఫైనాన్సియల్ మార్కెట్□కు సంబంధించిన సేవలు అందించే పికో టెక్నోలజీ సంస్థ పికో టెక్నాలజీ ఇండియా అనుబంధ కంపెనీ ద్వారా ఇక్కడ జీసీసీ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ సంసర్భంగా ఇక్కడి అవకాశాలు, మౌలిక వసతుల గురించి శ్రీధర్ బాబు వారికి వివరించారు.

రానున్న 5-10 సంవత్సరాలు, తర్వాత 20 సంవత్సరాల అవసరాలకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. బెంగళూరు, ముంబాయి నగరాలతో పోలిస్తే ఇక్కడ ఆఫీసు స్థలాల ఆక్యుపెన్సీ 73 శాతం ఉందని చెప్పారు. ముంబయిలో అది 52 శాతం మాత్రమేనని తెలిపారు. బెంగళూరు, ముంబయి మెట్రో నగరాల్లో ట్రాఫిక్, వాయు కాలుష్యం ప్రధాన సమస్యలుగా మారినందున ఐటి సంస్థలు, జీసీసీలు హైదరాబాద్ కు తరలి వస్తున్నాయని తెలిపారు.

రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు: కోమటిరెడ్డి

ఇప్పుడున్న నెహ్రూ రింగ్ రోడ్డుకు 30 కిలో వెలుపల రీజనల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నట్టు ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. దానికి అనుబంధంగా రేడియల్ రోడ్లు ఏర్పాటవుతున్నాయిని వివరించారు. రింగ్ రోడ్ల పక్కన రైలు మార్గాన్ని కూడా ఏర్పాటు చేసి రవాణా సదుపాయాలను ప్రపంచంలోని పెద్ద నగరాలను తలదన్నేలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. హయత్ నగర్- ఎల్బీనగర్ ల మధ్య డబుల్ డెక్కర్ రోడ్డు నిర్మిస్తున్నట్టు వివరించారు. కింది రోడ్డు స్థానిక ట్రాఫిక్ అవసరాలకు వినియోగిస్తామని పైన ఉండే రెండు అందు అంతస్థుల రోడ్లు నగరం నుంచి వెలుపలకు, లోపలకి వచ్చే వాహనాల కోసం ప్రత్యేకిస్తామని చెప్పారు. నాగపూర్ తర్వాత డబుల్ డెక్కర్ రోడ్లు నిర్మిస్తున్న నగరం ఇదేనని అన్నారు. రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పికో టెక్నాలజీ వ్యవస్థాపక సిఇఓ జారొడ్ యుస్టర్ పికో ఇండియా సిఇఓ హరి కోదండరామన్, డైరెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కర్క నాగరాజు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఐ ఎన్ టి సి కూకట్ పల్లి అధ్యక్షుడు కర్క నాగరాజు జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండిరమేష్ హాజరయ్యారు. నాగరాజుకు పూలమాల వేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మరిన్ని ఉన్నత పదవులు పొందాలని రమేష్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కర్కెపెంటయ్య, లక్ష్మయ్య, తూము వేణు, సాధు ప్రతాప్ రెడ్డి, పుష్ప రెడ్డి, గంధం రాజు, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, శివ చౌదరి, ఇజాజ్, అస్లాం, గోపాల్ చౌదరి, బాలరాజు, అక్బర్, శేఖర్, శివా, తదితరులు పాల్గొన్నారు.

# దీదీ అవినీతిపై 'వైట్' పేపర్ రిలీజ్ చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

చెప్పారు. మహిళల ఓటును ఆకర్షించే దిశగా కీలక హామీలు ఇచ్చిన ప్రధాని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ప్రతి మహిళకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. మహిళల భద్రతకు పూర్తి హామీ ఉంటుందని, వారు ఎప్పుడైనా, ఎక్కడైనా భయపడకుండా జీవించే వాతావరణం కల్పిస్తామని చెప్పారు. రైతుల సమస్యలపై కూడా మోదీ ప్రత్యేకంగా స్పందించారు. టీఎంసీ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ, ముఖ్యంగా బంగాళదుంప రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ.9,000 అందిస్తామని తెలిపారు. అదనంగా పంటలకు కనీస మద్దతు ధర, అగ్రో ఇండస్ట్రీల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అక్రమ చొరబాట్ల అంశంపై కూడా మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమంగా వచ్చిన వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. అలాగే వారికి సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "చొరబాటుదారులు తమ సామాను సర్దుకుని వెళ్లిపోవాల్సిన సమయం వచ్చింది" అని వ్యాఖ్యానించారు. సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం) అంశాన్ని ప్రస్తావిస్తూ, మటువా, నమశూద్ర వంటి శరణార్థి వర్గాలకు పౌరసత్వం కల్పనను వేగవంతం చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. వారు ఎవరి దయపై కాకుండా రాజ్యాంగ పరిరక్షణలో ఉన్నారని స్పష్టం చేశారు.

ఇక దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జరిగిన పోలింగ్‌ను ప్రస్తావిస్తూ, అసోం, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధిక శాతం ఓటింగ్ నమోదైందని తెలిపారు. ముఖ్యంగా మహిళల భారీగా పాల్గొనడం బీజేపీకి అనుకూలంగా మారుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో బీహార్, మహారాష్ట్ర, హర్యానాల్లో కూడా ఇదే ట్రెండ్ కనిపించిందని గుర్తుచేశారు. యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో కూడా హామీలు ఇచ్చిన ప్రధాని, వయోపరిమితి కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన వారికి ప్రత్యేక సడలింపులు ఇస్తామని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘం అమలు చేస్తామని చెప్పారు.

ఆరోగ్య రంగంలో కూడా కీలక ప్రకటన చేస్తూ, బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తామని మోదీ పేర్కొన్నారు. మొదటి కేబినెట్ సమావేశంలోనే ఈ నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొత్తంగా చూస్తే, టీఎంసీ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, సంక్షేమ హామీలు, చొరబాట్లపై కఠిన వైఖరి వంటి అంశాలతో మోదీ ప్రసంగం రాజకీయంగా ఉత్కంఠ రేపింది. ఏప్రిల్ 23, 29 తేదీల్లో జరగనున్న పోలింగ్‌కు ముందు ఈ వ్యాఖ్యలు ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముంది.

## జీవన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం కరెక్ట్ కాదు

మొదటి పేజీ తరువాయి...

మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. పార్టీ వీడినప్పటికీ జీవన్ రెడ్డిపై తమకు ఇంకా గౌరవం ఉందని, ఆయన తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు. జీవన్ రెడ్డి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటే పార్టీకి, ఆయన రాజకీయ భవిష్యత్తుకు మంచిదని మహేశ్ కుమార్ గౌడ్ అభిప్రాయపడ్డారు.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

## నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్సని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్సని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## అమీన్‌పూర్‌లో హైడ్రా కూల్చివేతలు

మొదటి పేజీ తరువాయి...

పేదలకు చెందిన ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుంటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వానికి చెందిన భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా, మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడేందుకు హైడ్రా చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక్కడ యథాతథ స్థితిని (స్టేటస్ కో) కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పటు చేశారు. అక్రమణలు గుర్తించేందుకు రెవెన్యూ, పురపాలక అధికారులతో కలిసి హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది.

ఐలాపూర్‌లో 6 అంతస్తుల భవనం కూల్చివేత : ఐలాపూర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని హైడ్రా నేలమట్టం చేసింది. భవనంలో ఎవరూ నివాసం ఉండట్లేదని హైడ్రా గుర్తించింది. అధికారులు బుల్డోజర్లతో కూల్చి వేసేందుకు సిద్ధమయ్యే సరికి కొంతమందిని అద్దెకు దించి, నివాసాలున్నట్లుగా భవన నిర్మాణదారుడు చూపించాడు. బిల్డింగ్‌లో ఉన్న వారిని ఖాళీ చేయించి ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగిస్తున్నారు.

కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ వివరణ : ఐలాపూర్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో హైడ్రా కూల్చివేతలపై తప్పుగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐలాపూర్‌లో భూములపై 1998లో హైకోర్టు స్టేటస్ కో ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి ముఖీమ్ ఫాంహౌస్ నిర్మించుకున్నాడని రంగనాథ్ అన్నారు. ఫాంహౌస్ కేంద్రంగా ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డాడని వివరించారు. 2006లో నిర్మించిన ఫాంహౌస్ ఇప్పుడు 40 ఎకరాలకు విస్తరించాడని వివరించారు. 20 ఏళ్లుగా ముఖీమ్ తన అనుచరులతో కలిసి భూదందా చేస్తున్నాడని రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా విక్రయించి కోట్లు సొమ్ము చేసుకున్నాడని చెప్పారు. ముఖీమ్ 100 గజాలకు రూ.10 లక్షల చొప్పున పేదలకు విక్రయించాడన్నారు.

## న్యూ భవానీ కాలనీ, మైలార్దేవుపల్లి ప్రాంతాలలో

# హిందు సమ్మేళనాలకు సన్నాహక సమావేశాలు

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

న్యూ బవానీ కాలనీలో మే 2వ తేదీన హింధు సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు వేముల మల్లేశ్, పి మల్లేశ్ యాదవ్, ఉమేశ్ చౌహాన్, ఈశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఛత్రపతి శివాజీ పార్కు లో సమావేశమైనారు. ఈ నెల 14న న్యూ బవానీ కాలనీ పరిసర కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలతో కమిటీ వేయనున్నట్లు తెలి పారు. హిందు సమ్మేళనాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రతి ఒక్కరు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ కు చెందిన వర్కాల క్రిష్ణ, జి రమేశ్ జీ లు మాట్లాడుతూ, ప్రతి ఇంటి నుంచి ప్రజలు తరలి వచ్చి హింధు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్నారు.



దుర్గా నగర్‌లో సమావేశమై వాల్ పోస్టర్‌ను ఆవిష్కరణ చేస్తున్న స్థానికులు

**వినాయక్నగర్, దుర్గానగర్, ఎన్టీఆర్ నగర్లలో ఈ నెల 19న హింధు సమ్మేళనం :**

మైలార్దేవుపల్లి పరిధిలోని వినాయక్నగర్, దుర్గానగర్, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాలలో ఈ నెల 19న హిం దు సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహణ కమిటీ ప్రతినిధులు తోలుకంటి దేవదాస్ గౌడ్, సంరెడ్డి ప్రతాప్ రెడ్డి , జున్ను పవన్ లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హిందు సమ్మేళనానికి హాజరై విజయవం తం చేయాలన్నారు.



న్యూ భవాని కాలనీ లో సమావేశమైన కాలనీ వాసులు



ఎస్సీ బాలికల వసతి గృహంలో నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న వేముల రామక్రిష్ణ

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

### తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ కన్వీనర్ వేముల రామక్రిష్ణ

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

స్త్రీ విధ్యకు మహాత్మా జ్యోతిరావు పూలే ఆధ్యుడని, స్త్రీల కు ఉచిత విధ్యను అందించాలని, తెలంగాణ రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్, పూలే జయంతి ఉత్సవాల రాష్ట్ర కమిటీ కన్వీనర్ వేముల రామక్రిష్ణ ప్రభుత్వాన్ని కోరారు. పూలే 199వ జయంతి సందర్భంగా శనివారం ఆయన రాజేంద్రనగర్ ఎస్సీ బాలికల వసతి గృ హంలో విద్యార్థినీలకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్య ద్వారానే ఈ సమాజం రూపురేఖలను మార్చవచ్చని నమ్మిన వ్యక్తి మహాత్మా జ్యోతి రావు పూలే అని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈ శ్రీకాంత్, డంగు నర్సింహ్మా రాజు, జగదీశ్, సాయి, ప్రణీత, చినయ్. వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి నివాళు లు అర్పిస్తున్న శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామి గౌడ్ తదితరులు



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్. చిత్రంలో పూలే విగ్రహ దాత పోతురాజు యాదయ్య లు



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి కార్తీక్ రెడ్డి తదితరులు

## రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో ఘనంగా


# మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**


రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల పరిధిలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, బాబుల్ రెడ్డినగర్ బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేధిక కార్యాలయం లో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పూలే జయంతి ఉ త్సవాల కమిటీ అధ్యక్షులు బండారి శంకర్, బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేధిక చైర్మన్ కె హరినాథ్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో శాసనమండలి మాజీ చైర్మన్ కె స్వామిగౌడ్, ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడి మల్కాపూర్, నార్సింగ్ మార్కెట్ కమిటీల చైర్మన్లు తలారి మల్లేశ్, వేణుగౌడ్, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కారీ బిక్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాన్రెడ్డి, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేం ద్రనగర్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్లు ముత్తు యాదవ్, నాగేశ్వర్ రావు, పూలే విగ్రహ దాత పోతురాజు యాదయ్య ఉ త్సవాల కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కె క్రిష్ణమాచారి, కె యాదయ్య మ దిరాజ్, కె రఘుగౌడ్, డి సత్యనారాయణ ముదిరాజ్, కొలన్ సుబాష్ రెడ్డి, పోరెడ్డి ధర్మారెడ్డి, ఎస్ వెంకటేశ్, గుమ్మడి కుమార్, ఎర్రోళ్ల యాదయ్య, బండ రాజేశ్ యాదవ్, అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎం యాదమ్మ యాదవ్. పి ఉమా మహేశ్వరీ, పి. జీవన్ దాస్. దాసరి రమేశ్, వనం నర్సింహ్మా, నందిగామ నర్సింహ్మా, డాక్టర్ ని శ్రీరాములు, కనకమామిడి జంగయ్య, మంగలారం శ్రీనివాస్, శీలం తిరుపతిరెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కరణం రఘుముదిరాజ్, పెంద్యాల సాయిమల్లిక్, పెంద్యాల శ్రీధర్, డాక్టర్ ఎస్ అమరేం దర్, ఆర్ శ్రావణ్, ఎన్ ధనుంజయ, ఎర్వ సరిత, గొల్ల సుమలత లతో పాటు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.




బాబుల్ రెడ్డి నగర్ లో జరిగిన పూలే జయంతి వేడుకలలో బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక నాయకులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి



హిమాయత్ సాగర్ లో మహనీయులకు నివాళులు అర్పిస్తున్న ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు వేముల మల్లేష్, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎం శ్రీనివాస్ యాదవ్ లు



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న గుంటీ సురేష్, అప్పారెడ్డి గూడెం మహేందర్, కుమార్, తదితరులు



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి , జాలిగం చిత్తారి తదితరులు



పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ బండారి శంకర్



అజ్మత్ చేతిలో గాయపడ్డ యువకులు

## డబ్బు విషయమై వరుసకు అన్నదమ్ములయ్యే వ్యక్తుల మధ్య గొడవ

### నలుగురికి గాయాలు

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

వరుస కు సోదరులయ్యే వ్యక్తుల మధ్య డబ్బుల విషయమై జరిగిన గొడవ లో నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాలకు గురైనారు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి తర్వాత బండ్లగూడ సన్ సిటీ లో జరిగింది. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ముత్తు యాదవ్ వివరాలను వెల్లడించారు. ఎం ఎం పహడీ కి చెందిన రియాజ్, బండ్లగూడ సన్ సిటీ కి చెందిన అజ్మత్ లు ఇద్దరు ఒకే ఇంటికి చెందిన అక్కా చెల్లెళ్లలను వివాహం చేసుకున్నారు. రియాజ్, అజ్మత్ ల మధ్య డబ్బుల విషయమై గొడవ లు ఉ న్నాయి. శుక్రవారం రాత్రి ఎం ఎం వహడీ కి చెందిన రియాజ్ అజ్మత్ తో ఫోన్ లో డబ్బుల విషయమై మాట్లాడాడు. ఈ సందర్భంగా ఒకరికొకరు తిట్టుకున్నారు. దాం తో అజ్మత్ నీకు దమ్ముంటే మా ప్రాంతానికి రా చూసుకుందాం అంటు రియాజ్ కు సవాల్ విసిరాడు. దాంతో రియాజ్ తనకు పరిచయం ఉన్న మేరాజ్, సిరాజ్, రఫీక్ ను తీసుకుని శుక్రవారం అర్ధరాత్రి సన్ సిటీ కి వెళ్లాడు. అప్పటికే తన స్నేహితులతో వేచి ఉన్న అజ్మత్ రియాజ్ అతని స్నేహితులు రాగానే వారిపై కట్టెలతో దాడి చేశాడు. పక్కనే ఉన్న మార్బుల్ స్టోన్స్ తీసుకుని తలపై, ముఖంపై గాయపరిచారు. దీంతో రియాజ్ తో పాటు మేరాజ్, సిరాజ్, రఫీక్ లు తీవ్ర గాయాలైనాయి. వారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు అజ్మత్ తో పాటు అతని అనుచరులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు పక్కన పడి ఉన్న మృత దేహాలు

## అతి వేగమే ప్రాణాలమిదికి తెచ్చింది

### రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం):**

ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా నడపడటం ఇద్దరు య వకుల ప్రాణాలను బలి తీసుకుంది. వారి కుటుంబాలలో విషాదాన్ని నింపింది. వివరాలను రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ వెల్లడించారు. అత్తాపూర్ జనచైతన్య కాలనీ లో నివాసం ఉండే ఖయ్యూం కుమారుడు సోహెల్ (18) ఎలక్ట్రిషియన్గా పనిచేస్తాడు. అదే ప్రాంతానికి చెందిన సలీమ్ కుమారుడు సాహిల్ (19) పదవ తరగతి వరకు చదివి అతను కూడా ఎలక్ట్రిషియన్గా పనిచేస్తున్నాడు. వీరు ఇరువురు శనివారం ఉదయం 10:30 గంటల సయంలో జన చైతన్య కాలనీ నుంచి పల్సర్ బైక్ ఎంహెచ్ 26 సీసీ 1922 పై పని కోసం మొయినాబాద్ వెళ్తున్నారు. వారు అప్పా జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడుపుతున్నారు. మలుపు వచ్చిన విషయాన్ని గమనించలేదు. అదే వేగంగా బైక్ ను ముందుకు పోనియ్యడం తో వేగంగా ఉన్న పల్సర్ బండి అదుపు తప్పి రోడ్డు పక్కన ఉ ండే కరెంటు స్థంభాన్ని ఢీ కొట్టింది. అదే వేగంతో ఇద్దరు యువకులు ఎగిరి పడిపోయారు. ఈ ప్రమాదంలో సోహెల్, సాహిల్ లు అక్కడిక్కడే దుర్మరణం చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు యువకుల మృతదేహాలను పోస్టుమార్థం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసును ఇన్స్పెక్టర్ ముత్తు యాదవ్ పర్యవేక్షణలో ఎస్ఐ పెంట్యానాయక్ దర్యాప్తు చేస్తున్నారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న భార్య

**బుద్వేల్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

భార్య భర్తల మధ్య గొడవలు భార్య ఆత్మహత్య కు తీసింది. ఈ సంఘటన శనివారం ఉదయం మైలార్దేవుపల్లి పద్మశాలిపురం బస్తీలో జరిగింది. ఎస్ఐ విశ్వనాథ్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.. పద్మశాలిపురం లో నివాసం ఉండే అర్చన (38), రవి భార్యభర్తలు. రవి లారీపై డ్రైవర్గా పనిచేస్తాడు. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. భార్య భర్తలు తరచు గొడవ పడుతుంటారు. శుక్రవారం తాగి వచ్చి గొడవ చేసిన రవి, శనివారం ఉదయం కూడా భార్య తో గొడవ పడటంతో మనస్థాపానికి గురైన అర్చన చీర తో ప్యాన కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన చుట్టుపక్కల వారు మైలార్దేవుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అర్చన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. అర్చన అక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అర్చన మృతదేహం



మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సీపీఐ నాయకులు కన్యాగారి నరసింహ రెడ్డి, జె ఆనంద్ గౌడ్, జె సదానందం గౌడ్, జె విజయానంద గౌడ్ లు



జ్యోతి రావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, వర్కాల చందు లు




జ్యోతి రావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య



జ్యోతి రావు పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, గొప్ప సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతి రావు పూలే..





### ఘనంగా మహాత్మా జ్యోతి రావు పులే 199 వ జయంతి వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఈ)**

గద్వాల పట్టణం లోని మహాత్మా జ్యోతి రావు పులే 199 వ జయంతి సందర్భంగా క్రిష్ణ వేణి చౌక్ దగ్గర పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా జ్యోతి రావు పులే చిత్రపటానికి బిజెపి నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రమా సాయిబాబా, బండల వెంకటరాములు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు దేవదాసు ,ఓబిసి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అనిల్,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి ,కౌన్సిలర్ శాలన్న, చంద్రశేఖర్,బిజెపి నాయకులు ,రజక నరసింహ, నరసింహయ్య శెట్టి మండల అధ్యక్షుడు శీను దిల్వాల కృష్ణ,పాండు,మోహన్ రెడ్డి, శంకర్, గంజిపేట తిమ్మన్న , హరికృష్ణ, రామాంజి, సద్దల కృష్ణ, దౌదర్పల్లి నరసింహులు, నరసింహ ,తదితరులు ఉన్నారు.సిఐటీయూ ఆధ్వర్యంలో దోపిడీ,పీడనలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు చేసిన గొప్ప పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ అన్నారు మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వివోఏల సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యామ్ అంజి, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ సభ్యులు పాండు, కార్మికులు రాము, శ్రీనివాస్, యశోదమ్మ సుశీల తదితరులు పాల్గొన్నారు.



పూలే కు నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్

## పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధి

### మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం):**

పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి కలెక్టర్ జ్యోతి వెలిగించి, పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.సమాజంలో వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఆయన ఆశయమని గుర్తుచేశారు.అనంతరం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య గౌడ్, పండుగ హరీశ్, చిర్రా వీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య, గంటె ఉపేందర్ యాదవ్, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి, నరసింహ చారి, టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, బీసీ జేఏసీ కో - కన్వీనర్ మంగళంపల్లి రాజు, కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్య గౌడ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ వసతి గృహాల అధికారులు, బీసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




విద్యుత్ కార్యాలయం నందు స్ట్రైక్ చేస్తున్న ఆర్టిజన్లు

## విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను చర్చలకు ఆహ్వానించి సమస్యలను పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం)**

గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను చర్చలకు ఆహ్వానించి ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆర్టిజన్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేస్తున్న పని స్వభావం ఒకటే అయినప్పుడు ఒక్కో కార్మికుడికి వేతనాలు ఉద్యోగ భద్రతలలో వ్యత్యాసాలు ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. ఆర్టిజన్ కార్మికులు కొత్త కోరికలను కోరడం లేదని ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీనే అమలు చేయాలని అడుగుతున్నారని అన్నారు. రెండు సంవత్సరాలుగా ఆర్టిజన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతోనే కార్మికులు సమ్మెలోకి వెళ్లారని,వారి న్యాయమైన డిమాండ్ల ను శాంతియుత వాతావరణంలో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యను పరిష్కరించకుండా పర్మనెంట్ ఉద్యోగులతో విధులు నిర్వహిస్తూ, యూనియన్ నాయకత్వాన్ని బెదిరింపులకు గురి చేస్తూ సమ్మె నిర్వీర్యానికి ప్రయత్నం చేయడం అన్యాయమన్నారు. చట్టబద్ధంగా కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారని, కాల పరిమితి ప్రకారం అధికారులు స్పందించకపోవడంతో తప్పని పరిస్థితిలో కార్మికులు సమ్మెకు వెళ్లడం జరిగింది అన్నారు. కార్మికులకు పదోన్నతులు కల్పించడంలో విద్యార్హతను బట్టి సముచిత స్థానం ఇవ్వడంలో అన్ని రకాలుగా ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తున్నదని, ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా తక్షణమే ఆర్టిజన్లను చర్చలకు ఆహ్వానించి వారిని న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమ తీవ్రతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు అంజి ఆర్టీ జన్ యూనియన్ చైర్మన్ శివప్రసాద్ కో కన్వీనర్ రాజు, ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.




## అమీన్‌పూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు

### భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలు తొలగింపు

### రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలసి హైడ్రా భారీ ఆపరేషన్

**పటాన్ చెరు, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం):**

అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదంతో చర్యలు చేపట్టింది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ లో భారీ బందోబస్తు నడుమ ఆక్రమణలపై చర్యలు చేపట్టారు. ఐలాపూర్ తండాతో పాటు గ్రామంలో నివాసం ఉంటున్న ఇళ్ల జోలికి వెళ్లకుండా పేదల ఇళ్ళజోలికి వెళ్లకుండా హైడ్రా ఆపరేషన్ చేపట్టింది. ఈ భూములపై కోర్టు స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ నిర్మాణాలు జరిపిన ముఖీమ్ అనే వ్యక్తికి సంబంధించిన గెస్ట్ హౌస్ తో పాటు, ముఖీమ్ సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని ఖాళీ చేయించి మరీ హైడ్రా కూల్చివేసింది.తండాలోని నివాసాలతో పాటు ఐలాపూర్ లో ఇళ్ళ జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుంది..సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు ఉన్నాయి . ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమినే హైడ్రా స్వాధీనం చేసుకుంది. హైడ్రా స్వాధీనం చేసుకున్న ప్రభుత్వ భూమి 863 ఎకరాలు. బహిరంగ మార్కెట్లో ఆభూమి విలువ 15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆ భూమిని యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా ముఖీమ్ నిర్మించిన గెస్ట్ హౌస్ ను హైడ్రా అధికారులు కూల్చివేశారు.అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా ముఖీమ్ సోదరుడు అజీమ్ నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూల్చివేశారు.ఐలాపూర్ లో ముఖీమ్ తమ్ముడు అజీమ్ అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల ఈ భవనంలో ఎవరూ నివాసం ఉండడం లేదు. దీంతో ఖాళీగా ఉన్న భవనాన్ని హైడ్రా శిధిలం చేసింది. కొంతమంది వ్యక్తులను అప్పటికప్పుడు అద్దెలకు దించి నివాసాలున్నట్టు చూపించాడు భవన నిర్మాణ దారుడు. అది తెలుసుకున్న అధికారులు భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి ఆక్రమణలను తొలగించారు.



## జలమండలిలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**హైదరాబాద్, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

మహాత్మా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ హాజరయ్యారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ... వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వారికి విద్యను అందించడం కోసం మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాంతం కృషి చేశారన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్.. మాట్లాడుతూ జ్యోతి రావు పూలే గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదే జ్యోతిరావు పూలేకు అసలైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, ఆపరేషన్ డైరెక్టర్లు వినోద్ భార్గవ, నారాయణ, శ్రీనివాస రెడ్డి, సీజీఎం ప్రభు, బీసీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు జయరాజ్, రామరాజు, నాయకులు సాయికిరణ్ గౌడ్, నర్సింగ్ రావు జలమండలి కార్మిక నాయకులు రాజ్ రెడ్డి, రాంబాబు యాదవ్, ఇతర నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అదన కలెక్టర్ నర్సింగ్ రావు

## అసమానతలను తొలగించేందుకు పోరాటం చేసిన పూలే:

### అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

**గద్వాల ప్రతినిధి, ఏప్రిల్11 (ప్రభాత ఉదయం)**

సమాజంలోని అసమానతలను తొలగించేందుకు మహాత్మా జ్యోతిబాపూలే తన జీవితాంతం కృషి చేశారని అదనపు కలెక్టర్ నర్సింగరావు కొనియాడారు.శనివారం మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గద్వాల ఐడిఓసి వద్ద పూలే చిత్రపటానికి అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పూలే చిన్నతనం నుంచే చత్రపతి శివాజీ, జార్జి వాషింగ్టన్ మొదలగువారి జీవిత చరిత్రలను చదవడం వలన అతనిలో దేశభక్తి, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు అలవడ్డాయన్నారు. అప్పటి సమాజంలో నిమ్న కులాల ప్రజలు వెనకబడడానికి కారణం విద్య లేకపోవడమేనని భావించి పాఠశాలలు నెలకొల్పడమే కాక పూలే స్త్రీ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఆమెను ఉపాధ్యాయురాలిగా నియమించినట్లు చెప్పారు. కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి అనే పుస్తకాన్ని పూలే రచించడం జరిగిందన్నారు. 1878వ సంవత్సరంలో పూణేలో సత్య శోధక సమాజాన్ని స్థాపించి స్త్రీ, పురుష లింగ వివక్షతను ఆయన తీవ్రంగా విమర్శించారు.అంతకుముందు గద్వాల బస్టాండ్ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, ఇతర అధికారులు, ప్రజా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## చిరుతపులిని బందించేందుకు బోన్లు ఏర్పాటు చేయాలి

### అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు.

**గద్వాల జిల్లా ప్రతినిధి(మల్దకల్), ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం)**

మండలంలోని నేతివానిపల్లి గ్రామంలో గత 3 నెలల క్రితం గ్రామ శివారులోని దాదాపు 10 మూగ జీవాలు చిరుతపులి దాడిలో మృతి చెందాయని దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారని,వెంటనే గ్రామస్తులకు రక్షణ కల్పించాలని నడిగడ్డ తెలంగాణ జాగృతి నాయకులు తిమ్మప్ప , తిమ్మప్ప నాయక్ లు ఫారెస్ట్ రేంజ్ అధికారి పర్వేజ్ అహ్మద్ కు వినతిపత్రం అందజేశారు.ఏప్రిల్ 9న నేతివానిపల్లి గ్రామంలో అటవీశాఖ అధికారులు చిరుత పులి సంచరిస్తున్న ప్రదేశంలో సీసీ కెమెరాలు అమర్చగా లేగ దూడపై దాడి చేస్తున్న దృశ్యాలు సీసీ పుటేజీలో రికార్డు అయ్యాయని,మళ్ళీ ఏప్రిల్ 10 న రాత్రి 10గంటల సమయంలో గొర్రెల మందపై చిరుతపులి దాడి చేసిందని దీంతో ఒక గొర్రె చిరుత దాడిలో మృతి చెందిందని,దీంతో చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళన చెందుతున్నారని తెలిపారు. అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పందించి చిరుతపులిని బోనులో బంధించి, ఆయా గ్రామ ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిరుత దాడిలో మృతి చెందిన జీవాలకు ప్రభుత్వం పరంగా నష్ట పరిహారాన్ని రైతులకు అందించాలని కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా అటవీశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా మౌనిక రెడ్డి

**పటాన్ చెరు, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం):**



మౌనిక రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్నకాటా సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మౌలిక రెడ్డి నియమితులయ్యారు. సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ నియామక పత్రం మౌలిక రెడ్డికి అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు కాటా సుధారాణికి ఈ సందర్భంగా మౌనిక రెడ్డి ధన్యవాదాలు తెలియచేశారు.

# అగ్రహారాల్లో బందీగా ఉన్న అక్షరాన్ని అందరికి అందించిన అఖండ అక్షర యోధుడు

**సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే.**

**అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించి మహోన్నత వ్యక్తి**

**మానవాళి చేతనే మహాత్మా అని పిలిపించుకుని గొప్ప మానవతావాది**

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం):**



అగ్రహారాల్లో బందీగా ఉన్న అక్షరాన్ని అందరికి అందించిన అఖండ అక్షర యోధుడు,విద్య ద్వారానే సమాజం మారుతుందని గ్రహించి, సమాజంలోని సాంఘిక, మత, ఛాందస దురాచారాల నిర్మూలనకు, అణగారిన ప్రజల విముక్తికి విద్యనే మార్గమని భావిస్తూ మొట్టమొదటిసారిగా పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యావ్యాప్తికై అహర్నిశలు శ్రమించిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలేని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ కొనియాడారు.

జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, విహెచ్పీఎస్, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు .

పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. ఈ దేశ చరిత్రను రాజ్యాలు, యుద్ధాలు, పాలకుల విజయాలతో గుర్తుపెట్టుకుంటాం కానీ కోట్లాది ప్రజల జీవితాలను మార్చి వాటి అంచుల్లో నిలబడి భారత సమాజపు మూలాలను కదిలించిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారని అన్నారు. మతం, కులం, సంప్రదాయం పేరుతో నడిచే దోపిడీని తర్కంతో, విద్యతో ఎదుర్కోవాలన్న సంకల్పంతో అవమానాలు అడ్డంకులు అవరోధాలు ఎన్ని ఎదురైన సమానత్వం కోసం ముందుకు సాగుతూ విద్య ప్రభుత్వ బాధ్యత కావాలని ఆకాంక్షించారని అన్నారు.

గులాంగిరి పుస్తకంతో అన్న వ్యవస్థ తీరును, రాజ్యం కుట్రలను బహిర్గత పరుస్తూ చైతన్యం చేశారని, దీనబంధు అనే సంస్థను ప్రారంభించి సామాన్యుల వెతలను సమాజానికి చూపిన మార్గదర్శకుడు పూలే అని అన్నారు. తాను స్థాపించిన సత్యశోధక సమాజం ద్వారా అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి సామాజిక మార్పుకై నిత్యం సమరం చేస్తూ తన జీవిత భాగస్వామి అయినా సావిత్రిబాయి పూలే గారిని తన ఉద్యమాల్లో భాగం చేస్తూ అవమానాలు అడ్డంకులు, అవరోధాలు, ఎన్ని ఎదురైనా సమాజ మార్పు కోసం బడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డాడని కొనియాడారు.

మానవాళి చేతనే మహాత్మా అని పిలిపించుకున్న గొప్ప మానవతావాది, సంఘసంస్కర్త పూలే గారని, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారే తన గురువుగా పూలే గారిని ప్రకటించాడని, పేదరికము, కులమత బేధంకు వ్యతిరేకంగా అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసమే తమ జీవితాలను త్యాగం చేస్తూ పనిచేశారని గుర్తుచేశారు.

అనేక సంఘర్షణలతో కూడిన నేటి సమాజానికి చైతన్యపు అక్షరంగా మారి పూర్తి దాయకుడుగా నిలిచిన మహాత్మ జ్యోతిరావు పూలే గారినీ దేశ ప్రజలు అర్థం చేసుకొని వారి మార్గాన్ని అనుసరించాలని అన్నారు. వారి మార్గంలో నడుస్తూనే పూలే గారు కలలుగన్న ఆశయాల సాధన కోసం శ్రమిస్తామని, అణగారిన వర్గాలను ఏకం చేస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వారి స్వప్నాన్ని సాకారం చేసేందుకు భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ పీడిత వర్గాలను చైతన్యం చేస్తూ శ్రమిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయం ఇన్చార్జి ఇనుముల నరసయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు పైసా రాజశేఖర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, పాకాల కుమారస్వామి మాదిగ, బక్క మారయ్య మాదిగ, కంతి రాము మాదిగ, విఎచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, సుద్దాల కుమారస్వామి మాదిగ, గజవెల్లి ప్రతాప్, గడ్డం రాజు, కట్ట ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## అనగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను, వారి హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జ్యోతి రావు పూలే

**టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

అనగారణ వర్గాల పై జరుగుతున్న అన్యాయాలను వారి హక్కుల కోసం పోరాడిన ఏకైక వ్యక్తి జ్యోతిరావు పూలే అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మూసాపేట్ ఆంజనేయనగర్ చౌరస్తా లో నిర్వహించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూలే చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల హక్కుల కోసం, విద్య, సామాజిక న్యాయం సమానత్వం కోసం చేసిన పోరాటం నేటికి ఆదర్శమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్రంలో పూలే సిద్ధాంతాలను బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా బిసి రిజర్వేషన్లు అమలు చేస్తు నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నారు అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ తూము వినయ్, కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, గోకర్ల లక్ష్మి నారాయణ, బి సి నాయకులు చిలుక ప్రకాష్, నారాయణ, సూర్య నారాయణ తదితరులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు

**1.10 కేజీల ఎండు గంజాయి... ఒక సెల్ ఫోన్ స్వాధీనం**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**



సనత్ నగర్ రైల్వేస్టేషన్ రోడ్డులో గల రామాలయం సమీపంలో ఓ వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నాడన్న పక్క సమాచారం మేరకు బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 1.10 కేజీల గంజాయిని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి, మేడ్చల్ ఆదేశానుసరం, ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా పాతలోత్ దుర్గా ప్రసాద్(24) వద్ద ఉన్న బ్యాగుని సోదా చేయగా అందులో 1.10 కేజీ ల ఎండు గంజాయి లభించింది. అదుపులోకి తీసుకున్న బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అతని వివరాలు అడుగగా! అతని పేరు పాతలోత్ దుర్గా ప్రసాద్, తండ్రి రాములు, రామకృష్ణ నగర్, అస్బెస్టాస్ కాలనీ నివాసం ఉంటున్నానని తెలిపాడు. అతను ఈ గంజాయి ని మహారాష్ట్ర లోని పర్లీలో ఒక గుర్తుతె లియని వ్యక్తి వద్ద రూ. 25,000 లకు విక్రయించానని, దానిని ఇక్కడ అవసరం ఉన్నవారికి చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి అమ్ముతానని తెలిపినాడు. అతని వద్ద లభించిన గంజాయిని, మొబైల్ ఫోన్ ను స్వాధీనపరచుకొని, కేసును నమోదు చేసి, రిమాండ్ కి తరలించారు.



## ఆన్లైన్ మోసాలా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ నరసింహారాజు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

నేటి బాలలే రేపటి పౌరులు.. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ సిఐ నరసింహారాజు పిలుపునిచ్చారు. స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించడం నేటి డిజిటల్ కాలంలో చాలా ముఖ్యమని, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయటం, వ్యక్తిగత సమాచారాన్ని (పాస్‌వర్డ్‌లు, చిరునామా) సోషల్ మీడియాలో షేర్ చేస్తే వచ్చే ఉపద్రవాలు, వాటి పట్ల జాగ్రత్తగా ఉండడం వంటివి ముఖ్యమైన జాగ్రత్తలను బాలానగర్ సిఐ నర్సింహా రాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని బ్రైట్ కాన్సెప్ట్ స్కూల్ లో సైబరక్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలపాలని ఈ కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పుడూ బలమైన, ప్రత్యేకమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించాలని, ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీయం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిల్‌లు, మెసేజ్‌లలోని అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. ఫోటోలు, వీడియోలు, బ్యాంక్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధించినా, భయపెట్టినా వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్ఐ సరిత రెడ్డి, స్కూల్ కరెస్పాండంట్ వినోద్ కుమార్, టీచర్స్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పాల్గొన్న వివిధ బిసి సంఘ నాయకులు




ఉత్సవాల కమిటీ నాయకులు

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11(ప్రభాత ఉదయం):**

మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని, జనగామ పట్టణ కేంద్రం లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం పూలే చిత్రపటానికి ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయడు కుల నిర్మూలనకు, స్త్రీ విద్యకు పూలే చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ శ్రేయస్సుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్స్, బిసి, ఎస్సి, ఎస్టి, నాయకులు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పెన్ను పంపిణి చేస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు..

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**విద్యతోనే సర్వతో ముఖాభివృద్ధి సాధ్యం: కన్వీనర్ రామస్వామి యాదవ్**

**శేరిలింగంపల్లి : ఏప్రిల్ 11, (ప్రభాత ఉదయం)**

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి స్త్రీ విద్యకు బాటలు వేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామి యాదవ్ కొనియాడారు. పూలే జయంతిని పురస్కరించుకొని చందానగర్ లోని న్యూషెపర్డ్ స్కూల్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పెన్ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామస్వామి యాదవ్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరికి విద్యే ఆయుధం పూలే భావించారని అన్నారు. మనుషులు సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే అది కేవలం విద్య ద్వారానే సాధ్యమని పూలే నమ్మారు. దేశంలోని బహుజనులకు మహిళలకు విద్యను అందిస్తేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని పూలే ఆకాంక్షించారన్నారు. తొలి బాలికా పాఠశాలను స్థాపించిన ఘనత పూలేకే దక్కుతుందని తన భార్య సావిత్రిబాయి పూలేను మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది సమాజ చైతన్యానికి అంకితం చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. వితంతు వివాహాలను ప్రోత్సహించడం బాల్య వివాహాలను వ్యతిరేకించడమే కాకుండా అనాథల కోసం ఆశ్రమాలను నెలకొల్పిన గొప్ప మానవతావాది పూలే అని పేర్కొన్నారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించాలన్న పూలే సందేశం అంబేద్కర్‌ను ఎంతగానో ప్రభావితం చేసిందని అందుకే ఆయన్ని తన గురువుగా ప్రకటించుకున్నారని గుర్తు చేశారు. నేటి యువత పూలే దంపతుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, కుల వివక్ష లేని సమసమాజ స్థాపన కోసం బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేయడమే మనం వారికి అర్పించే నిజమైన నివాళి అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు మెర్సీ, ఉపాధ్యాయురాలు శోభ, అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు మల్లేష్, కొక్కుల జనార్దన్, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్, సింగారయ్య తదితరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

## సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుంది

**నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుంది**

**రాజా మహేంద్రనాయక్ వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి జనగామ**

**జనగాం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం):**




సర్పంచ్ ల సమావేశం లో మాట్లాడుతున్న డిసిపి

వరంగల్ వెస్ట్ జోన్ జనగామ డిసిపి రాజా మహేంద్రనాయక్, ఏసీపీ పాండురే చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది సమక్షంలో జనగాం పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులతో శనివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిసిపి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతాయని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. అలాగే, చోరీలు, వాహన దొంగతనాలు వంటి ఘటనలను నివారించడంలో సీసీటీవీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై తమ సమ్మతి తెలిపారు. త్వరలోనే గ్రామాల్లో సీసీటీవీ వ్యవస్థను అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## సమానత్వానికి జ్యోతిగా నిలిచిన మహాత్మా పూలే ఆశయాలు

**తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఘన నివాళులు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 11 (ప్రభాత ఉదయం)**

సమాజంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న అణచివేతలకు ఎదురొడ్డి, శూద్రులు, అట్టడుగు వర్గాలు, మహిళల విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కూకట్ పల్లి కన్వీనర్ సబియా పేర్కొన్నారు. శనివారం మహాత్మా పూలే జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం ప్రశాంతి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ నగర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబియా మాట్లాడుతూ, విద్యనే సమానత్వానికి అత్యంత శక్తివంతమైన ఆయుధంగా భావించిన పూలే, అణగారిన వర్గాలకు విద్య హక్కును అందించేందుకు అహర్నిశలు కృషి చేశారని చెప్పారు. మహిళల విద్యకు మార్గం సుగమం చేసి, బాలికల పాఠశాలలను స్థాపించి, సమాజంలో ఉన్న వివక్షలను సవాల్ చేసిన తొలి సంస్కర్తలలో ఆయన ఒకరని కొనియాడారు. అణచివేతలపై తిరుగుబాటు చేసిన ధైర్యవంతుడిగా, సామాజిక న్యాయం సాధనలో మార్గదర్శకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య లేకపోతే విముక్తి లేదనే పూలే ఆలోచన నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సబియా అన్నారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజ నిర్మాణానికి పునాది వేసిన మహానేతగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఇకపోతే, ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లు కూడా సమాజంలో అణగారిన వర్గాలకు సేవలు అందిస్తూ పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆమె వెల్లడించారు. ప్రజా ఆరోగ్యం, మహిళల సంక్షేమం, బాలల సంరక్షణ వంటి రంగాల్లో తమ సేవలు మరింత విస్తరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. మహాత్మా పూలే చూపిన దారిలోనే నడుస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధన కోసం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, మారుత, సోమలత, సంగీత, ఆశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొని పూలేకు ఘన నివాళులర్పించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608